క్లుప్తంగా

కబడ్డీ విజేత అలసందగుత్తి



అలసందగుత్తి జట్టుకు నగదు బహుమతి అందజేస్తున్న పురుషోత్తమరెడ్డి

ఆస్పరి: మండలంలోని శంకరబండ గ్రామంలో లింగమేశ్వరస్వామి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో మొదటి విజేతగా ఆదోని మండలం అలసందగుత్తి జట్టు నిలిచింది. 20 జట్లు పాల్గొన్నాయి. ప్రథమ స్థానంలో అలసందగుత్తి, ద్వితీయ స్థానంలో శంకరబండ, తృతీయ స్థానంలో ఆస్పరి జట్లు నిలిచాయి. వారికి వరుసగా రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.7,500 దాతలు, అతిథులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కోకన్వీనర్ పురుషోత్తమరెడ్డి, అడ్వకేట్ మాధవక్రిష్ణయ్య, పూజారి ప్రకాష్, ముత్యాలురెడ్డి, సుంకుర నాగేంద్ర, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేస్తున్న వలంటీర్లు

మద్దికెర: మండల పరిధిలోని హంప గ్రామానికి చెందిన వలంటీర్లు వన్నూర్‌వలి, నాగరాజు, మహేశ్వరి, పురుషోత్తం, మహేష్, శ్రీలక్ష్మి, ప్రమీలమ్మ రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను సోమవారం ఎంపీడీఓ అలివేలమ్మకు అందజేశారు.



ఆలూరు ఎంపీడీఓ నరేంద్ర కుమార్‌కు రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు

ఆలూరు రూరల్: పట్టణానికి చెందిన వలంటీర్లు రాజు, మహేష్, రంగనాథ్, నవీన్, సురేష్, వీరేష్, హరీష్, సిద్ధూ, మంజుశ్రీవాణి సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ నరేంద్రకుమార్‌కు అందజేశారు.

గొడ్డలితో దాడి



గాయపడిన బోయ మధు

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలో ఆదివారం రాత్రి బోయ మధుపై అదే గ్రామానికి చెందిన కురువ చంద్ర గొడ్డలితో దాడి చేశాడు. ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామ శివారులో ఉన్న మధు మెడపై, ఎడమ చేతిపై చంద్ర గొడ్డలితో దాడి చేయడంతో తప్పించుకుని గ్రామంలోకి పారిపోయి వచ్చాడు. గ్రామస్తులు బాధితుడిని 108 వాహనంలో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో తనపై దాడి జరిగిందని బాధితుని ఫిర్యాదు మేరకు చంద్రపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పింఛన్‌దారులు ఆందోళన చెందొద్దు

వెల్దుర్తి(కృష్ణగిరి): మే 1న పింఛన్ అందుకునే వారు సచివాలయాలకు రావలసిన అవసరం లేదని ఎంపీడీఓ శివశంకరప్ప తెలిపారు. సోమవారం ఆయన పింఛన్ పంపిణీ చేయబోయే వివరాలు వెల్లడించారు. పింఛన్‌దారులకు వారి బ్యాంకు అకౌంట్లో నేరుగా జమ చేస్తామన్నారు. అంగవైకల్యం, తీవ్ర అనారోగ్య సమస్య, మంచానికే పరిమితమైన వారందరికీ సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దే అందిస్తామన్నారు. బ్యాంకు అకౌంట్లో అందించే వారి జాబితా, ఇంటి వద్ద అందించే వారి జాబితా సచివాలయాల్లో ప్రదర్శిస్తామన్నారు. బ్యాంకు అకౌంట్లకు సంబంధించి సాంకేతిక, ఆధార్ లింక్ తదితర సమస్యలు ఎదురైన సందర్భంగా వారికి సైతం నేరుగా ఇంటి వద్దే అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

రేపు మండల సమావేశం

మద్దికెర: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మే 1న ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీఓ అలివేలమ్మ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశానికి హాజరు కావాలన్నారు. అన్ని శాఖల మండలస్థాయి అధికారులు వారి శాఖల ప్రగతి నివేదికలతో సమావేశానికి తప్పక హాజరు కావాలన్నారు.

దంపతులపై దాడి

కృష్ణగిరి: మండల పరిధిలోని సంగాల గ్రామంలో దంపతులు కురువ వెంకటేష్, పద్మావతిపై సోమవారం అదే గ్రామానికి చెందిన చిన్న మధు, మనోజ్ దాడి చేసి గాయపరిచారు. ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన వివరాలు.. బాధితులు 42-1 సర్వే నంబరులోని తమ 2.68 ఎకరాల భూమిని సాగు చేసుకునేందుకు ట్రాక్టర్‌తో వెళ్లారు. కాగా పొలం తమదంటూ దాయాదులు చిన్న మధు, మనోజ్ అడ్డగించారు. పొలానికి సంబంధించి తమకు చెందేలా కోర్టు ఆర్డర్ సైతం వచ్చిందంటూ బాధితులు తెలుపుతున్నా వినుకోకుండా దా డికి పాల్పడి గాయపరిచారు. బాధితురాలు పద్మావతి ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి

పత్తికొండటౌన్: సీఎం జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, మరో సారి అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె మాజీ ఎంపీపీ ఎస్.నాగరత్నమ్మ, పార్టీ నాయకులతో కలసి రాజీవ్‌నగర్, యశోదా డ్వెల్లింగ్స్ కాలనీ, బండిగేరి, చౌడమ్మ వీధి, మెయిన్‌రోడ్‌లలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకు నియోజకవర్గాన్ని జగనన్న సాయంతో ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధికి బేరీజు వేసుకుని మంచి చేసే పార్టీకే ఓటు వేయాలని కోరారు. గతంలో సంక్షేమ పథకాల కోసం రాజకీయనాయకులు, జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, తమ ప్రభుత్వంలో వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా గ్రామాలకే అన్ని సేవలు తెచ్చామన్నారు. చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వాన్నే మరోసారి ఎన్నుకోవాలని కోరారు.



పత్తికొండలో ఓటు వేయాలని మహిళలను కోరుతున్న కంగాటి శ్రీదేవి

- వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండలం నార్లాపురం, వెంకటాపురం, బొమ్మిరెడ్డిపల్లె గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ సమీర్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ సుంకన్నతో కలిసి ఇంటింటికి వెళ్లి ఐదేళ్లలో చేసిన మంచిని వివరించారు. నీతి వంతమైన పాలన కొనసాగాలంటే రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని గెలిపించుకుని మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఎన్నుకుందామన్నారు. కార్యక్రమంలో నార్లాపురం, వెంకటాపురం నాయకులు మధుసూదన్ రెడ్డి, నరేశ్ రెడ్డి, రవిశంకర్, రాము, పామయ్య, శివారెడ్డి, బొమ్మిరెడ్డిపల్లె మధుసూదన్ రెడ్డి, చక్రపాణిరెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రంగయ్య, గిడ్డయ్య పాల్గొన్నారు.



బొమ్మిరెడ్డిపల్లెలో మహిళను ఓటేయాలని కోరుతున్న రామ్మోహన్ రెడ్డి

కార్యక్రమంలో ఎంపీపీ నారాయణదాసు, సర్పంచ్ కొమ్ము దీపిక, ఉప సర్పంచ్ పల్లె కళావతి, మాజీ వైస్ ఎంపీపీ పల్లె ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగడు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, వక్ఫ్‌బోర్డు జిల్లా డైరెక్టర్ టీఎండీ హుసేన్, ఎంపీటీసీ సభ్యుడు నీలకంఠ, పార్టీ నాయకులు లలితా రామచంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కరువాల హుసేన్, బండి మస్తాన్‌వలి, బండల వలి, టైలర్ రంగన్న, కొమ్ము నెట్టేకల్లు, శ్రీరాములు, కాశస్త్రి సుంకన్న, ఈరన్న పాల్గొన్నారు.

- మద్దికెర: వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు కంగాటి శివారెడ్డి కోరారు. మండల కేంద్రంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కంగాటి తేజస్విని, సర్పంచ్ సుహాసిని, ఐడీసీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు శాంతన్న, మాజీ ఎంపీపీ మల్లికార్జున, ఎంపీటీసీలు ఆంజనేయులు, రామకృష్ణ, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు ఆంజనేయులు, ఖాజావలి, కృష్ణ, మంజునాథ్‌రెడ్డి, చంద్ర, విష్ణు, రామాంజులు, వరప్రసాద్ పాల్గొన్నారు.



ఓటు వేయాలని కోరుతున్న జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి

తుగ్గలి: వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవిని గెలిపించాలని ఆమె కుటుంబ సభ్యులు మధుసూదనరెడ్డి, రమ్య, సంధ్య కోరారు. సోమవారం వారు పెండేకల్లు, ఎద్దులదొడ్డి, కోతికొండ, మామిల్లకుంట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగన్ సర్కార్‌లో లబ్ధి పొంది ఉంటే ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యేగా శ్రీదేవిని, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించి మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ లీలావతి, భాస్కరరెడ్డి, జిట్టా నాగేష్, మోహన్‌రెడ్డి, హనుమంతు, బసిరెడ్డి, నాగభూషణరెడ్డి, సుధాకరరెడ్డి, రంగన్న, రామాంజినేయులు, హనుమంతరెడ్డి, ఈశ్వరరెడ్డి, సత్యప్ప, చిరంజీవి, సుంకన్న, రామయ్య పాల్గొన్నారు.



చిట్యాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వెంకట్రామిరెడ్డి, సుభాషిణి

కృష్ణగిరి: మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ కె సుభాషిణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకట్రాముడుతో కలిసి వారు ఇంటింటి వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్కసాగరం రాముడు, తులసినాథ్ గౌడ్, బాల ఈశ్వరయ్య, మధుసూదన్ గౌడ్, మధు, సురేశ్, రాజు, గోవిందు, బ్రహ్మనందరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, మాధవరావు, నవీనపాటి, పోతురెడ్డి, సుంకిరెడ్డి, శంకరయ్య, గోవిందరాజులు, కృష్ణమూర్తి, నాగరాజు, రాజు, జయరాంరెడ్డి, రామచంద్రుడు పాల్గొన్నారు.

- పందికోనలో రోడ్‌షో..

పత్తికొండ రూరల్: మండల పరిధిలోని పందికోన గ్రామంలో కంగాటి శ్రీదేవి రోడ్‌షో నిర్వహించారు. తనను మరోసారి గెలిపిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచార రథంపై నుంచి ఫ్యాన్ గుర్తును చూపుతూ రెండు ఓట్లు ఫ్యాన్‌కే వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కారం నాగరాజు, వెంకటేశ్వర్లు, మల్లికార్జున, రవి, బలరాముడు, నారాయణస్వామి, ఆదినారాయణ, మల్లికార్జున, సహదేవుడు, బళ్లారి మోహన్‌క్రిష్ణ, కేశవరెడ్డి, గుజ్జుల క్రిష్ణ పాల్గొన్నారు.



ప్రచార రథంపై నుంచి ఫ్యాన్ గుర్తు చూపుతున్న శ్రీదేవి

టీడీపీ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి

- వైఎస్సార్‌సీపీ కర్నూలు పార్లమెంట్ పరిశీలకులు గోరంట్ల మాధవ్



ప్రచార రథంపై నుంచి విరూపాక్షికి ఓటేయాలని కోరుతున్న గోరంట్ల మాధవ్, పక్కన సురేంద్రరెడ్డి

ఆలూరు: టీడీపీ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ కర్నూలు పార్లమెంట్ పరిశీలకులు, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, నియోజకవర్గ పరిశీలకులు, జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ తెర్నెకల్ సురేంద్రరెడ్డి ప్రజలకు సూచించారు. వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షితో కలిసి వారు హాలహర్విలో సోమవారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బుసినే విరూపాక్షిని, ఎంపీగా బీవై రామయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకుల మాటలు నమ్మొద్దని సూచించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పాలన కావాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామన్నారు. మేనిఫెస్టోలో ఉన్న హామీలన్నీ అమలు చేసే నాయకుడు జగనన్న ఒక్కరే అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడులు వైకుంఠం మల్లికార్జునచౌదరి, శశికళ, మండల కన్వీనర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మోసపోవద్దు

దేవనకొండ: చంద్రబాబు నాయుడు మాయమాటలతో 2014లో అధికారంలోకి వచ్చి మోసం చేశారని, అదే అబద్ధాలతో ఓట్లడిగేందుకు వచ్చినా మరోసారి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తెర్నెకల్లు సురేంద్రరెడ్డి ప్రజలకు సూచించారు. సోమవారం మండలంలోని నెల్లిబండ గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి కర్నూలు ఎంపీగా బీవై రామయ్యను, ఆలూరు ఎమ్మెల్యేగా బుసినే విరూపాక్షిని గెలిపించాలని కోరారు. అలాగే పార్టీ నాయకులు బుసినే వెంకటేష్, నిజాల్‌రెడ్డి, నాయకులు కోట్ల హరిచక్రపాణిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ రాజారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, లక్ష్మిదేవమ్మ, పద్మావతి, కోటేశ్వర్‌నాయుడు, ప్రభాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు మండలంలోని నెల్లిబండ, మాచాపురం, బండగట్టు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా విరూపాక్షిని, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరారు.



మేనిఫెస్టో ప్రతులను అందజేస్తున్న తెర్నెకలు సురేందర్‌రెడ్డి

కోలుకోలేక మహిళ మృతి

దేవనకొండ: పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని గుడిమిరాళ్ల గ్రామానికి చెందిన బోయ సుజాత(39) కోలుకోలేక మృతిచెందింది. మృతురాలి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు.. బోయ సుజాతను 17 యేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన రంగస్వామి అలియాస్ రంగడుకు ఇచ్చి వివాహం చేశారు. భర్త మద్యానికి బానిసై అప్పులు చేశాడు. ఈ విషయమై భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. గత ఆదివారం మద్యం తాగొచ్చిన భర్తతో సుజాత గొడవకు దిగింది. మాటామాటా పెరిగి మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగు మందు తాగింది. కుటుంబ సభ్యులు ఆమెను కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక మృతిచెందింది. మృతురాలి బంధువులు బోయ జయరాముడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు ఎన్నికల ప్రచారం

తుగ్గలి: మండల కేంద్రంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల, సచివాలయ అధ్యక్షులు జిట్టా నాగేష్‌యాదవ్, హనుమంతు తెలిపారు. అలాగే శ్రీదేవి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు గిరిగెట్ల, అమినాబాద్‌లో ప్రచారం నిర్వహించనున్నారన్నారు.

కృష్ణగిరి: కోయిలకొండ గ్రామంలో మంగళవారం ఉదయం, రామకృష్ణాపురం గ్రామంలో సాయంత్రం ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కేశ సుభాషిణి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకట్రాముడు తెలిపారు.

వెల్దుర్తి మండలంలో

మండల పరిధిలోని బాలాపురం, తిమ్మాపురం, చిన్నకొలుముల పల్లె గ్రామాల్లో మంగళవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ నాయకుడు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి తెలిపారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

వెల్దుర్తి(కృష్ణగిరి): ఇండియా కూటమి (కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం) బలపరిచిన కర్నూలు ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రయ్యలను గెలిపించాలని కోరుతూ వామపక్ష, అనుబంధ సంఘాల నాయకులు సోమవారం వెల్దుర్తి మండలంలోని బోయనపల్లె, నర్సాపురం, సర్పరాజాపురం, కొసనాపల్లె గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రచారాల్లో సీపీఐ మండల కార్యదర్శి టి కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, ఆటో వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెహమాన్, చంద్రశేఖర్, వెల్దుర్తి మండల అధ్యక్షుడు మాధవస్వామి, ఆటో వర్కర్స్ యూనియన్ చంద్రశేఖర్, అప్ప, సురేశ్, రాయుడు, సుధాకర్, రాజేశ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



శంకరబండలో లింగమేశ్వర స్వామి రథోత్సవం

రమణీయం..రథోత్సవం

ఆస్పరి: మండలంలోని బిణిగేరిలో ఆంజనేయ స్వామి, శంకరబండలో లింగమేశ్వర స్వామి రథోత్సవాలు సోమవారం కడు రమణీయంగా సాగాయి. ఆలయాల్లో స్వామి వారికి గంగ, ఆకుపూజ, పంచామృతాభిషేకం, మంగళహారతులు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి కుంభోత్సవం, నందికోలు సేవ, స్వాముల వారి ఉత్సవ విగ్రహాలను రథాల్లో ఉంచి పూజలు చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి, లింగమేశ్వర నామస్మరణలతో రథాలను లాగారు. తిరిగి యథాస్థానాలకు చేర్చారు.

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

- పోటీ నుంచి తప్పుకున్న ఇద్దరు అభ్యర్థులు
- పత్తికొండ ఎన్నికల బరిలో 9 మంది

పత్తికొండటౌన్: ఎన్నికల పర్వంలో భాగంగా సోమవారం నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ముగిసింది. బీసీవై పార్టీ అభ్యర్థి మిద్దె వెంకటేశ్వర్లు యాదవ్, స్వతంత్ర అభ్యర్థి కురుబ మంకే లక్ష్మిదేవి తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారిణి, ఆర్‌డీఓ నీలపు రామలక్ష్మి తెలిపారు. మొత్తం 14 మంది అభ్యర్థులు 24 సెట్లు నామినేషన్లను దాఖలు చేయగా, పరిశీలన అనంతరం 11 మందికి ఆమోదించామన్నారు. అందులోనూ ఇద్దరు అభ్యర్థులు విత్‌డ్రా చేసుకోవడంతో 9 మంది పోటీలో ఉన్నారన్నారు.

పత్తికొండ బరిలో నిలిచిన అభ్యర్థులు వీరే

అభ్యర్థి	పార్టీ
కంగాటి శ్రీదేవి	వైఎస్సార్‌సీపీ
రాజేశ్ నాయకల్లు	బీఎస్పీ
కేశ శ్యామ్‌కుమార్	టీడీపీ
కురుబ మంకే వెంకటేశ్	ఆల్‌ఇండియా కిసాన్ జనతా పార్టీ
పి. రామచంద్రయ్య	సీపీఐ
వాల్మీకి పెద్దయ్య	నేషనల్ నవక్రాంతి పార్టీ
ఈడిగ శివప్రసాద్	ఇండిపెండెంట్
గద్దల రాజు	ఇండిపెండెంట్
మూలంటి రాజు	ఇండిపెండెంట్

ఆలూరు అసెంబ్లీ ఎన్నికల బరిలో 12 మంది అభ్యర్థులు

ఆలూరు అసెంబ్లీ బరిలో 12 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఎన్నికల అధికారి రాము నాయక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 15 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఇద్దరి నామినేషన్లు పరిశీలనలో తిరస్కరించామన్నారు. స్వతంత్ర అభ్యర్థి ఒకరు తన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో బరిలో 12 మంది అభ్యర్థులు ఉన్నారన్నారు. – ఆలూరురూరల్

ఆలూరు బరిలో ఉన్న అభ్యర్థులు వీరే

అభ్యర్థి	పార్టీ
ఆరకట్ల నవీన్ కిషోర్	కాంగ్రెస్
హెచ్.రామలింగ	బీఎస్పీ
బి.విరూపాక్షి	వైఎస్సార్‌సీపీ
బి.వీరభద్ర గౌడ్	టీడీపీ
ఎస్.మోహన్ ప్రసాద్	బీసీవై పార్టీ
షేక్.షేక్షావలి	జై భారత్ నేషనల్ పార్టీ
ఎం.అమానుల్లా	స్వతంత్ర అభ్యర్థి
ఆదోని ఆంజనేయులు	స్వతంత్ర అభ్యర్థి
రంగస్వామి కావలి	స్వతంత్ర అభ్యర్థి
ఆర్.లోకనాథ్	స్వతంత్ర అభ్యర్థి
బి.సత్యన్న	స్వతంత్ర అభ్యర్థి
హెబ్బటం వన్నూరప్ప	స్వతంత్ర అభ్యర్థి



హమాలీలకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీదేవి



పార్టీలో చేరిన విరుపాపురం టీడీపీ నాయకులతో విరూపాక్షి



చిన్నారెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి

కొనసాగుతున్న చేరికలు

పత్తికొండటౌన్: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు హమాలీ యూనియన్ నాయకుడు మాదిగ తిరుపాలు ఆధ్వర్యంలో 30 మంది హమాలీలు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి వారికి తన స్వగృహంలో పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై పార్టీలో చేరినట్లు తిరుపాల్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దామోదరరెడ్డి, సంజీవరెడ్డి, హమాలీ సంఘం నాయకులు నాగరాజు, చిరంజీవి, రాజు, ప్రహ్లాద, నర్సన్న, రమేష్ పాల్గొన్నారు.

ఆలూరు: హాలహర్వి మండలంలోని టి.చాకిబండ గ్రామంలో వైఎస్సార్‌సీపీ కర్నూలు పార్లమెంట్ పరిశీలకులు, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విరుపాపురం గ్రామానికి చెందిన టీడీపీ మద్దతు దారుడు సర్పంచ్ బసప్ప, నమరసింహారెడ్డి, ఎర్రిస్వామి, ధర్మన్న, భీరప్పతో పాటు పలువురు పార్టీ మండల కన్వీనర్ రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికీ విరూపాక్షి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కురుబ సంఘం నాయకురాలు శశికళ, చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య, ఎంపీపీ నెట్టకంటమ్మ, వైస్ ఎంపీపీ నాగేష్, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు బాలరాజు, ఓబులపతి, సద్దాం, గాదిలింగప్ప, చిప్పగిరి మల్లికార్జున, నిత్రవట్టి తిమ్మప్ప పాల్గొన్నారు.

కృష్ణగిరి: ఆగవేళికి చెందిన టీడీపీ నాయకుడు చిన్నారెడ్డి సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. చెరుకులపాడులో చిన్నారెడ్డికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కంగాటి శ్రీదేవి విజయానికి కృషి చేస్తానని చిన్నారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆగవేళి నాయకులు తెలుగు వెంకటేశ్వర్లు, చిన్నమద్ది తదితరులు పాల్గొన్నారు.